# కోడెపెట్ట



నిద్రలేచేను. టైము చూస్తే పావుతక్కువ తొమ్మిదైంది. అబ్బ...ఎంతదాకా పడుకున్నా ?! ఒళ్లంతా నొప్పులు నొప్పులుగా వుంది. రాత్రి అనుభవాన్ని తలుచుకుంటే సిగ్గు ముంచుకొస్తోంది. "వస్తాను ... మళ్లీ ఎప్పుడో నీ దయ ?" అన్నాడు మా యింటి దగ్గర డ్రాప్‌చేస్తూ చక్రధర్.

ఇటూ అటూ ఓసారి చూసి తలుపు తాళంతీసేను. "వస్తా ... గుడ్‌నైట్" అన్నా... మళ్లీ ఒంటిమీద స్మారకం వుండడం యిప్పడే!! చక్రధర్ ఎంత రసికుడు ?! మనిషి ఒడ్డూ – పొడవూ వుండి, అందం లేకపోయినా, ఆకర్షణీయంగా, సెక్సీగా ఉంటాడు !!

గాస్ స్టవ్‌మీద గిన్నెలో నీళ్లుపెట్టి బ్రెష్ చేసేను కాఫీ కలుపుకుని తాగేను. అప్పటికి కొంచెం బావుంది నరాల్లోకి కొంచెం శక్తి వచ్చినట్టుగా వుంది వేన్నీళ్లు వేడెక్కుతూంటె తలకి నూనె రాసుకున్నా. హెయిర్ ఆయిల్ వాసన అహ్లాదా న్నిస్తూ ఎంతో బావుంది. రాత్రి క్రీమ్ రాయడం మర్చిపోయాను. అద్దంలో చూసుకుంటే మొహం నిండా మొటిమలు కనిపిస్తున్నాయి. పొగరుగా వున్నాయవి! అవి నాకు కొత్త అందాన్నిస్తాయి – చక్రధర్ చెప్పినట్లు! 'కోల్డ్‌క్రీమ్' మొహానికీ – కాళ్ళకీ రాసేను ... 'ఫెమీనా' తిరగేస్తూ కూర్చున్నా. నీళ్లు కాగేయి. చలికాలం, వేన్నీళ్ళు పోసుకుందుకే బద్ధకంగా వుంటుంది. టైము తొమ్మిదింపావయింది. ప్రిన్సిపాలుచేత ఈరోజు

## బొగంటి శంకర్

తిట్లుతినాలేమో ఖర్మ!! సీతా లెప్పుడొచ్చిందోగాని అన్నం, కూర వండి వున్నాయి. నేనెప్పుడు లేచి తలుపు తీసేనో నాకే గుర్తులేదు . ఒళ్లు తెలీని నిద్ర పట్టేసింది. "వెళిపోతానమ్మా . . తలుపేసుకోండి" అని సీతాళ్ళందం లీలగా గుర్తుకొస్తోంది. .

నీళ్లు తొరుపుకొని బాత్‌రూం కెళ్లా. చీర చూసుకున్నా. మడతా గట్రా నలిగిపోయాయి! రాత్రి చీరయినా మార్చకుండా పడుకున్నా. రెండు దాటేక అన్నీ గుర్తుండవ్ ! మగ్గుతో నీళ్ళు పోసుకున్నా ఒంటినిండా ..మూడు మగ్గులగ్గాని ఒళ్లు పూర్తిగా తడవలేదు ... నగ్నంగా నా అందాన్ని నే చూసుకుంటూంటే ఎంతో బావుంటుంది. డ్రేకులాలా నా ఆనందాన్ని చక్రధర్ 'రాత్రి' అనే కొలబద్దతో కొల్చేశాడు !

కాని ఎన్నాళ్ళూ ఈ జీవితం అనిపించింది ... ఒళ్ళు తుడుచుకొని కట్‌డ్రాయరు, బ్రా వేసేను... నిజమే, నా యవ్వనం యిలా వున్నన్నాళ్ళూ మగ జాతంతా నా యింటిచుట్టూ తిరుగుతుంది నా ముంగిట్లోనే పడిగాపులు కాస్తుంది ... యింతకీ నా యవ్వనకాలంలో ఎవడో ఒకడు తగలకపోనడు... ముసిలాడయినా బాగా డబ్బున్నవాణ్ణి ట్రాప్‌చేస్తేసరి

## కోడి పెట్ట

నాకు రూంకి పోవాలనిపించింది. ఎందుకో నిద్ర రాస్తోంది

"నా రూంకి పోదాం" అంటూ రేష్‌గా తన రూంకి తీసుకెళ్ళేడు అతని అవసరం నాకు చాలా ఉంది కాదనకుండా వెళ్ళేనందుకే అతని రూము సెపరేట్‌గా, ఎవ్వరికీ సంబంధం లేకుండా, ఎవ్వరికీ ఏమీ అర్థమవకుండా ఉండేలా తీసుకున్న రూము! నాకు నా రూములాగానే అనిపిస్తుంది!

"యిక్కడే ఉండిపోరాదూ ఈ నైట్‌కి?" అన్నాడు!

"అబ్బె అలావద్దు నే వెళ్ళిపోతాను" అన్నా

"సరే నీ యిష్టం" అని నన్ను నా "రూంకి డ్రాప్ చేసే"డతను

* * *

వారం రోజులూ ప్రిన్సిపాలు ఏదో ఒక మాట అంటూనే ఉంది. పీకల దాకా కోపమొస్తున్నా ఏమీ అనలేక ఊరుకున్నాను చక్రధర్ యిచ్చిన ప్రామిస్ నిలబెట్టుకుంటాడన్న ఆశతో గడిపేను వారమంతా ఆ రోజ శనివారం మధ్యాహ్నం క్లాసుల్లేవు కాలేజీకి వచ్చేడు చక్రధర్ అతనితో కలిసివెళ్ళేను ఓ కాస్మాపోలిటన్ హోటల్‌కి అప్‌స్టెయిర్ కారిడార్‌లో ఈజీచైర్‌లో సిగరెట్టు కాలుస్తూ, ఆలోచిస్తూ కూర్చున్నాడు జోసెఫ్! పక్కనే, చిన్న స్టూలు, దానిమీద ఏష్ ట్రే!

"హాయ్!" అన్నాడు చక్రధర్‌ని చూసీ చూడ్డంతోటే

"హౌ ఆర్ యు యార్? హౌ ఈజ్ యువర్ బిజినెస్?" అనడిగేడు చక్రధర్‌ని

"ఫైన్ ఏమిటీ ఈ మధ్య ఎక్కడా దర్శనాల్లేవు. హైద్రాబాదు లోనేనేమిటి అన్నీ?! యిక్కడికీ ఓ సారి రావొచ్చుగా" అన్నాడు చక్రధర్ నవ్వుతూ నా వైపు చూస్తూ

'యూ సిల్లీ" అని జోసెఫ్ చక్రధర్‌ని భుజం మీద కొట్టేడు

"కమిన్" అంటూ రూంలోకి తీసుకెళ్ళేడు

జోసెఫ్ రూములో ఓ పక్కగా సోఫా, పైన ఫేను, యూఫోమ్ బెడ్, అందంగా అమర్చబడి ఉన్నాయి టేబిల్‌మీద "వైట్ హార్స్" విస్కీ బోటిల్ పెద్దది ఉంది దాని పక్కన గోల్డ్‌ఫ్లేక్ ఫిల్టర్ టిప్డ్ సిగరెట్టుపెట్టు, అగ్గిపెట్టు ఓ రెండు ఉన్నాయి 'వాటిపక్కనే కేజూనట్ పెద్ద పేకట్ ఒకటి ఉంది.

"బై ది బై... ఐ హేవ్ ఫర్‌గాటెన్ వన్ థింగ్...దిస్ ఈజ్ మిస్ సుజాత" అని నన్ను ఆయనకి పరిచయం చేసేడు చక్రధర్

"గ్లేడ్ టు సీ యు" అని షేక్‌హేండ్ చేసేడు జోసెఫ్.

"ఎక్స్క్యూజ్‌మి." అని చక్రధర్ బయటికి వెళ్ళిపోయాడు జోసెఫ్... "కమాన్ డియర్. సిట్‌డౌన్" అని ప్రక్క చూపించాడు నా పక్కనే అతను కూర్చున్నాడు మనిషి నల్లగా, లావుగా ఉన్నాడు బోయ్ కోసం బెల్‌రింగ్ చేసేడు బోయ్ వచ్చేడు. "ఎనీ టిఫిన్ యు వాంట్?" అనడిగేడు నాకేసి చూస్తూ

"నో థాంక్స్ ఓన్లీ కాఫీ... మరి చక్రధర్?" అన్నా.

"ఓ హౌ యిన్నొసెంట్ యు ఆర్? అని అటు తిరిగి ఒక బ్రూ ప్ట్రా" అన్నాడతను బోయ్‌తో

బేరర్ వెళ్ళిపోయాడు "కమాన్ డియర్" అన్నాడు. మౌనంగా అవసరంకోసం ఒదిగిపోయాను. తలుపు చప్పుడయింది. ఫ్యూర్ కాఫీ తెచ్చి టేబిల్ మీద పెట్టేడు వాడు వెళ్ళేక తలుపు గడియ వేసేడు జోసెఫ్ "యు టేక్ కాఫీ" అని తను విస్కీ ఏమీ కలపకుండా గడగడ తాగేసాడు. నేను కాఫీ పూర్తిచేసేలోపల రెండు గ్లాసులు పూర్తి చేసేడతను

పావుగంట పోయాక నాకూ తాగుదా మనిపించింది... అభ్యంతరం లేనిదాన్ని! అడగకుండా ఓ గ్లాసు తాగేను. జోసెఫ్ ఆశ్చర్యపోయి. "సో యు ఆర్ వెల్ డెవలప్డ్!" అన్నాడు.

"ఇండియా అండర్ డెవలప్డ్ అయినా ఇండియాలోని ఆడవాళ్ళు అండర్ డెవలప్డ్ అనుకోవడం అవివేకం!" అని ంయా "బ్లాకీ"కి తెలియదు కాబోలు.

* * *

మర్నాడు ఉడుకుడుకు వేన్నీళ్ళు పోసుకొన్నా పోలేదు ఒళ్ళునెప్పులు మర్నాడుకూడా తల దిమ్ముగానే ఉంది నాకు. ఆవేళ అంతా రెస్టు తీసుకున్నా రోజు రోజంతా పడుకున్నా. పడుకున్నా, నిద్రపట్టక "నా బ్రతుకింతేనేమో యిక" అని బెంగతో కూడిన కలలు కన్నా నేనో చందనం కట్టెనట, చిల్లర దేవుళ్ళకే నన్నరగదీసి పైన పారేసేరట!! కలత నిద్ర!!

సోంవారం కాలేజీ కెళ్ళాను ప్రిన్సిపాలు కబురు చేసింది నా కోసం. ఏదో ఉందనుకొని వెళ్ళేను ఆవిడ రూంకి. ఏమన్నా అంటే లెఫ్ట్ అండ్ రైట్ యిచ్చేద్దా మనుకుంటూ వెళ్ళేను

"అలా కూర్చో సుజాతా" అంది ఆమె. ఎప్పుడూ లేనిది ఏకవచన ప్రయోగం?!

కూర్చున్నా "ఏమిటండీ కబురు చేసేరుట?" అన్నా "స్టైలుగా"

"ఆఁ ఏంలేదు అయామ్ సారీ ఫర్ మై బిహేవియర్" అంది ఆమె.

"మీరేమంటున్నారో నా కర్థం కావట్లేదు" అన్నా

"ఏంలేదు నిన్ను కొంచెం హార్ష్‌గా తిట్టేన్నాళ్ళూ నువ్వు ఎవరివో పరాయిదాని వనుకున్నా – నువ్వూ–నేనూ ఒకే దొడ్డిలోని కోడిపెట్టలం!!" అంది ఆమె

నిజమే, మేం గువ్వపిట్టలం కాదు!!. ప్రిన్సిపాల్ నా హ్యాండ్ షేక్ చేసింది కోడిపెట్టలా వుంది నా కంటికి-ఆమెకంటికి నేమా అంతే..

## మమతల వంతెన

(27వ పేజీ తరువాయి)

ఇష్టంలేదు అయినా తప్పేటట్టులేదు చెప్పెయ్యడమే మంచిదనుకున్నాడు

"బి ఏ ప్యాసయ్యాను సార్!"

"వ్వాట్?!" తుళ్ళిపడి కళ్ళు పెద్దవిచేసి అంత చదివి, డ్రయివర్ పనికి ఎందుకు వచ్చినట్టు అని చూశా డతనివైపు

"కూర్చోబోయ్" అన్నాడు

"పర్వాలేదు సర్" అన్నాడు రాధాకృష్ణ

"అలాకాదు, ముందు కూర్చోవలసిందే"

తర్వాత ఆ డాక్టర్ అన్ని విషయాలు వివరాలతో సహా రాబట్టాడు రాధాకృష్ణనుంచి.

"అలాగా ఇంత చిన్న ఉద్యోగానికి నువ్వు రావడం నాకు చాలా ఆనందంగా వుంది. ఎందుకంటే పరువునీ, ప్రతిష్టనీ అసందర్భంగా లేనిపోదా పెంచుకోనందుకు మంచిపని చేశావు ప్రస్తుతం చేరేసెయ్ తర్వాత చూద్దాం"

"ఓకే సార్!" లేచాడు రాధాకృష్ణ

ఇంటికి రాగానే విషయం అందరికీ చెప్పేశాడు భోజనాల దగ్గర అందరూ తెల్లబోయారు తల్లి గోలపెట్టింది "నీకేం ఖర్మరా బాబూ" అంటూ

ఎవరినీ లక్ష్యపెట్టలేదు రాధాకృష్ణ రంగమ్మ మాత్రం అందుకుంది

"కొంతమంది పాదం మోపుతే అంతేనమ్మా అంతే"

వెంటనే రాధాకృష్ణ తింటూ తింటున్న అన్నం వదిలేసి లేస్తూ "అత్తా! ఇంకొక్కమాట మాట్లాడకు" అంటూ వెళ్ళిపోయాడు.

విసురుగా నూతి దగ్గరకు వెళ్ళి చెయ్యి కడుక్కుని తన గదిలోకి వెళ్ళిపోయాడు. అందరూ మందలించారు రంగమ్మని అయినా ఆవిడేదో సణుక్కుంటూనే వుంది.

ఆ రాత్రి దగ్గరకు వచ్చిన శారదను చూసి "నేను చేసింది తప్పంటావా? శారదా!" అన్నాడు.

"మీరు చేసిన పని మీకు తృప్తిగా వుందా లేదా?" అడిగింది శారద

"నాకు చాలా హాయిగా వుంది ఏమీలేక గోళ్ళు గిల్లుకునేకంటే తెలిసిన విద్యతో నాలుగు రాళ్ళు సంపాదించుకోడం వివేకవంతమైన పని అని నా ఉద్దేశం"

"మరింకేం? నాకు చాలా గర్వంగాకూడా వుంది చిన్నపని అని ఈసడించుకోనందుకు. మీరు చెప్పింది నిజం నెలకు వంద రూపాయలు తక్కువేం కాదు ప్రస్తుత పరిస్థితుల్లో" అంది

"శారదా" అంటూ వూపిరి సలపకుండా కౌగిట్లో బంధించేశాడు శారదను 'తగిన అర్ధాంగి' అన్న తృప్తితో.

(ఇంకా వుంది)